క్లుప్తంగా

ఆధార్ సేవలు ప్రారంభం

జూపూడి(ఇబ్రహీంపట్నం): జూపూడి గ్రామ సచివాలయంలో ఆధార్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. గ్రామ సర్పంచి కాకి దేవమాత ఆధార్ సేవలను మంగళవారం ప్రారంభించారు. ప్రజలు సచివాలయంలోనే ఆధార్ కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసుకోవచ్చన్నారు. చిన్నారులు ఆధార్ నమోదు, అప్‌డేట్ ఇక్కడే జరుగుతాయన్నారు. ప్రూఫ్స్ తీసుకురావాలన్నారు. తగిన రుసుం చెల్లించి ఆధార్ డౌన్‌లోడ్ కూడా పొందొచ్చని తెలిపారు. తొలిరోజు చిన్నారులకు ఆధార్ సేవలు అందించారు. కార్యదర్శి మునేశ్వ రరావు, గ్రేడ్ 5 కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

ఇబ్రహీంపట్నం: ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 24న జరిగే దళిత గిరిజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం వాల్ పోస్టర్లను ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ ఆవిష్కరించారు. స్థానిక ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయవాడస్మృతివనంలోరాజ్యాంగ నిర్మాత బీఆర్అంబేడ్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ 125 అడుగుల విగ్రహం కూడా ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి
ఎంపీడీఓ పిచ్చిరెడ్డి

కొత్తపల్లి(గంపలగూడెం): సమస్యలపై ప్రజల నుంచి వస్తున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కార చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ వై.పిచ్చిరెడ్డి తెలిపారు. కొత్తపల్లి గ్రామ సచివాలయాన్ని ఆయన తహసీల్దార్ బాలకృష్ణారెడ్డికితో కలసి మంగళవారం తనిఖీ చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు కూడా హాజరు పట్టిని పూర్తి చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్త పరిచారు. సిబ్బంది సక్రమంగా విధులకు హాజరై ప్రజలకు తగిన సేవలందించాలన్నారు. సమస్యలను పరిష్కారించాల్సిన దరఖాస్తులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సెక్రటరీ మురళీ, వీఆర్వో మదార్ పాల్గొన్నారు.

వాహనం ఢీకొని గేదెలు మృతి

జి.కొండూరు: మండల పరిధి చెవుటూరు గ్రామ శివారులోని 30వ నంబరు జాతీయ రహదారిపై సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని నాలుగు గేదెలు మృతి చెందాయి. సమాచారం అందుకున్న జి.కొండూరు పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. మృతి చెందిన పశువుల యజమాని వివరాలు తెలియరాలేదని పోలీసులు పేర్కొన్నారు.

ఈకేవైసీ చేయించుకుంటేనే పథకాలు

ఆగిరిపల్లి: పంట నమోదయిన ప్రతి రైతూ తప్పని సరిగా ఈకేవైసీ చేయించుకోవాలని ఏలూరు జిల్లా వ్యవసాయాధికారి వై.రామకృష్ణ అన్నారు. ఆగిరిపల్లి మండలం వట్టిగుడిపాడు, అనంతసాగారంలో పంట నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈకేవైసీ చేయించుకోవడం వల్ల వ్యవసాయశాఖ పథకాలకు రైతులు అర్హులవుతారని చెప్పారు. ఈకేవైసీ చేయించుకున్న తర్వాతే రైతు పంట నమోదు ప్రక్రియ పూర్తయినట్టవుతుందన్నారు. నూజివీడు ఏడీఏ జి.విద్యాసాగర్, ఎంఏవో పలగాని చెన్నారావు, వీఏఏ పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

విస్సన్నపేట: పుట్రేల గ్రామ సచి వాలయం -1లో బుధవారం ఉదయం 8 గంటల నుంచి 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ మంగళవారం తెలిపారు. ఎమ్మెల్యే కొక్కిలిగడ్డరక్షణనిధి పాల్గొంటారన్నారు. ప్రభుత్వ పథకాలు వివరిస్తారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలన్నారు.

సచివాలయం తనిఖీ

కొండపర్వ (విస్సన్నపేట): మండలంలోని కొండపర్వ సచివాలయన్ని ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ మంగళవారం తనిఖీ చేశారు. రికార్డులు సక్రమంగా అమలు చేయాలన్నారు. ఈఓపీఆర్డీ ఝాన్సీరాణి పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

ఎ.కొండూరు:మండలంలోనిచీమలపాడు దర్బార్‌లో మంగళవారం రజ్జబ్ పండుగను దర్బార్‌పీఠాధిపతి మహమ్మద్ ఖాజా మొహీద్దీన్ తాజ్ ఖాదరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కజ్జికాయలు, పాయసం ప్రసాదం, అన్నదానం చేశారు. భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. జాఫర్ షరీఫ్, ఖాదర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామంతో మంచి ఆరోగ్యం

- ఆరోగ్య కేంద్రాల పరిధిలో సైకిల్ ర్యాలీలు
- ర్యాలీల్లో పాల్గొన్న వైద్యులు, విద్యార్థులు
- మనస్సు, శారీరక ఉల్లాసానికి వ్యాయామం దోహదం



నూజివీడులో మెగా సైక్లథాన్‌ను ప్రారంభిస్తున్న డిప్యూటీ డీఎం,హెచ్ఓ, తదితరులు

నూజివీడు: సైక్లింగ్ అనేది మంచి వ్యాయామమని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ దయాల ఆశా అన్నారు. జెడ్పీ బాలికల హైస్కూల్ విద్యార్థినులతో మంగళవారం ఏర్పాటు చేసిన మెగా సైక్లథాన్‌ను ఆమె ప్రారంభించారు. సైక్లింగ్ అనేది శరీరానికే కాకుండా మనస్సుకు సైతం ఉల్లాసాన్నిస్తుందని, ఫిజికల్ ఫిట్నెస్‌తో పాటు ఒత్తిడి బాగా తగ్గుతుందని చెప్పారు. శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే దానికి నిరంతరం పని ఉండాలని, సరుకులు గాని, కూరగాయాలు గాని తీసుకురావడానికి వెళ్లేటప్పుడు సైకిల్‌పై వెళ్లాలని సూచించారు. పీపీ యూనిట్ వైద్యులు కె.గంగాధరకుమార్, సాయిసుధ, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యులు కె.సౌమ్య, హైస్కూల్ హెచ్ఎం వీవీ ఆదిలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశావర్కరులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: రోజూ వ్యాయామం చేయడం వల్ల అనేక రకాల వ్యాధులు దరిచేరవని డెప్యూటీ డీఎంహెచ్‌వో నళినీకుమారి అన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాల్లో భాగంగా ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్యాన్సర్ వ్యాధి నివారణపై సైకిల్ ర్యాలీ ఆమె మంగళవారం ప్రారంభించారు. కొండపల్లి, ఇబ్రహీంపట్నం పీహెచ్‌సీ వైద్యులు సుధా ప్రసూజా, ఆర్.పద్మావతి, తహసీల్దార్ సూర్యారావు, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మైలవరం: ప్రజల ఆరోగ్యం పట్ల వైఎస్సార్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని సర్పంచ్ గరికపాటి మంజుభార్గవి తెలిపారు. మైలవరం మండలం చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా క్యాన్సర్ నివారణపై సైకిల్ ర్యాలీని మంగళవారం నిర్వహించారు. చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆర్.నరేష్ మాట్లాడుతూ రోజులో కొంత సమయాన్ని శారీరక వ్యాయామానికి కేటాయించాలన్నారు. మంచి ఆరోగ్యానికి సైకిల్ తొక్కడం అలవాటు చేసుకోవాలన్నారు. ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్స్, మహిళా పోలీస్‌లు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. మైలవరం మండలం గణపవరం గ్రామంలో సర్పంచ్ తమ్మ సీతారావమ్మ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. చంద్రాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో మాజీ ఎంపీపీ జొన్నలగడ్డ గంగాధరరావు అధ్యక్షతన అవగాహనా సదస్సు జరిగింది. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

గంపలగూడెం: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీలు నిర్వహించారు. సైకిల్ ఫర్ హెల్త్ అని నినాదాలు చేస్తూ ఆయా గ్రామాల్లో ప్రధాన వీధుల వెంట సైకిల్ ర్యాలీ జరిపారు. గంపలగూడెంలో సర్పంచ్ కోట పుల్లమ్మ, పీహెచ్‌సీ వైద్యులు కే శ్రీనివాస్ సైకిల్ ర్యాలీ ప్రారంభించారు. వైఎస్ఆర్ సీపీ నాయకులు పెదగవళ్ల హరికృష్ణ, ఎంపీహెచ్ఈఓ



ఇబ్రహీంపట్నంలో సైకిల్ ర్యాలీలో డెప్యూటీ డీఎంహెచ్‌వో నళినీకుమారి, తదితరులు



మైలవరం ర్యాలీలో సర్పంచ్ మంజుభార్గవి, డాక్టర్ నరేష్

రాధాకృష్ణ, ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మొర్సుమల్లి (మైలవరం): మైలవరం మండలం మొర్సుమల్లి గ్రామంలో చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీలో సర్పంచ్ మాడపాటి రమాదేవి పాల్గొన్నారు. ఆరోగ్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. మండలంలోని పొందుగల గ్రామంలో జరిగిన హెల్త్ మేళాలో సర్పంచ్ కోటమ్మ, ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణిస్వామి, ఆరోగ్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎ.కొండూరు: మండలంలోని చీమలపాడు, రామచంద్రాపురం, కృష్ణారావుపాలెం, పోలిశెట్టిపాడు, ఎ.కొండూరు గ్రామాలతో పాటు మరో ఎనిమిది గ్రామాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ఆర్.దివిజ, సూపర్‌వైజర్ మురళీ, వైద్యాధికారి వీ.స్వామి, ఆరోగ్య సిబ్బంది, పీఏసీఎస్ చైర్మన్ తుమ్మూరు వెంకటేశ్వరరెడ్డి పలువురు పాల్గొన్నారు.

తిరువూరు: మండలంలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రాజుగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మునుకుళ్ల, వావిలాల శివారు రాజుగూడెం, ఆంజనేయపురం గ్రామాల్లో విద్యార్థులు, ఆరోగ్య కార్యకర్తలు ప్లకార్డులు, బ్యానర్లతో క్యాన్సర్ వ్యాధి లక్షణాలు వివరిస్తూ ప్రదర్శన జరిపారు. ఆంజనేయపురం సర్పంచి మామిడి కుటుంబరావు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

తెల్లదేవరపల్లి(విస్సన్నపేట): మండలంలోని తెల్లదేవరపల్లి ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం సైకిల్ ఫర్ హెల్త్ కార్యక్రమం నిర్వహించారు. క్యాన్సర్ వ్యాధి గురించి వైద్యాధికారి డాక్టర్ విజయ



తెల్లదేవరపల్లి ర్యాలీలో ఎంపీపీ మెర్సీవనజాక్షి, తదితరులు

లక్ష్మి అవగాహన కల్పించారు. ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, గ్రామ సర్పంచ్ రాయల నాగరాణి, ఆరోగ్యకేంద్రం సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం: రెడ్డిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని హెల్త్ అండ్ వెల్‌నెస్ కేంద్రాలకల్లో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం క్యాన్సర్ అవగాహన సైకిల్ ర్యాలీ, స్క్రీనింగ్ టెస్టులను కేంద్రాలలో నిర్వహించారు. రెడ్డిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సందేష్, డాక్టర్ చెన్నకేశవ్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సూపర్‌వైజర్, పీహెచ్‌సీ సిబ్బంది, అశ వర్కర్లు, గీతాంజలి స్కూలు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: సైకిలింగ్ చేయడం వల్ల ఆరోగ్యం మెరుగు పడుతుందని ఆగిరిపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి జె.జగన్‌మోహనరావు అన్నారు. యూనివర్సల్ హెల్త్ డే సందర్భంగా ఆగిరిపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సైక్లింగ్ ఫర్ హెల్త్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి సైక్లింగ్ చేశారు. సైక్లింగ్ చేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని, క్యాన్సర్ వ్యాధి ఉన్నవారు సైక్లింగ్‌తో మంచి ఫలితాలు వస్తాని చెప్పారు.

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులు

నూజివీడు: వైఎస్సార్ సీపీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు పేర్కొన్నారు. టీడీపీ నుంచి స్థానిక 15వ వార్డుకు చెందిన బెజవాడ రాంబాబు, బోర్వంచ పంచాయతీ శివారు కొన్నంగుంటకు చెందిన పామర్తి కిషోర్‌బాబు, పామర్తి వీరరాఘవులు ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు సమక్షంలో మంగళవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే ప్రతాప్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా దాదాపు 25 పథకాలు అమలు చేస్తోందన్నారు. నియోజకవర్గంలో దాదాపు 12 వేలాది మందికి నివేశన స్థలాలు ఇచ్చి గృహాలను నిర్మిస్తున్నామన్నారు. ప్రతిపక్షనేత చంద్రబాబు ఏనాడైన వీటిల్లో ఒక్క పథకాన్ని అమలు చేశారా అని ప్రశ్నించారు. మూడుసార్లు నూజివీడుకు వచ్చి మూడు మొక్కలు నాటి వెళ్లారే తప్పితే చేసిన అభివృద్ధి శూన్యమని ఆరోపించారు. జెడ్పీ వైస్ చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు, బోర్వంచ సర్పంచి కుంటం ఉదయరాజు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము, గ్రామ అధ్యక్షులు సయ్యద్‌సలీం ఖాద్రీ, మాజీ సర్పంచిలు మరీదు వెంకటేశ్వరరావు, కుతుబుద్దీన్ ఖాద్రీ, సీనియర్ నాయకులు గుడిమళ్ల రామస్వామి, ఆరేపల్లి రాంబాబు, పామర్తి శివనాగేశ్వరరావు (రాజా) తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు

మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష

కొత్తపల్లి(గంపలగూడెం): మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కొత్తపల్లి శివారు కట్టలేరులో గోపాలస్వామి మడుగు వద్ద ఏర్పాట్లపై అధికారులు మంగళవారం సమీక్షించారు. గోపాలస్వామి మడుగు వద్ద ఆ రోజు పెద్దసంఖ్యలో భక్తులు పుణ్యస్నానాలు అచరిస్తారు. వసతులపై తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి, ఎంపీడీఓ వై.పిచ్చిరెడ్డి, ఎస్ఐ వి.సతీష్ ఉత్సవ కమిటీ సభ్యులతో చర్చించారు. భక్తులు స్నానం ఆచరించే స్థలాన్ని పరిశీలించి చేయాల్సిన ఏర్పాట్లను అధికారులు వివరించారు. ఏటిలో నీటి ప్రవాహం లేని కారణంగా మోటార్ల ద్వారా జల్లు స్నానాలను ఏర్పాటు చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఏటి ఒడ్డును శివాలయంలో భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం లేకుండా స్వామి దర్శనానికి చేపట్టాల్సిన ఏర్పాట్లను అధికారులు వివరించారు. తిరునాళ్ల జరిగే స్థలాన్ని కూడా పరిశీలించారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చేపట్టే చర్యలను ఎస్ఐ తెలిపారు. దేవస్థానం చైర్మన్ మందడపు ఆదినారాయణ, కమిటీ సభ్యులు నరెడ్ల ఆంజిరెడ్డి, నరెడ్ల రమణారెడ్డి, నాగారపు కృష్ణారావు, మాజీ సర్పంచ్ వంగల వైకుంఠం, వీఆర్వో మధార్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

మూలపాడు(ఇబ్రహీంపట్నం): మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ పి.శ్రీనివాసరావు అన్నారు. నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ పాఠశాలలో మత్తు పదార్థాల నివారణపై అవగాహన సదస్సు మంగళవారం జరిగింది. మాదకద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మత్తు పదార్థాలకు బానిసలైతే డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా బయటకు తెవచ్చున్నారు. అవసరమైతే 94904 92020లో సంప్రదించాలని సూచించారు. గ్రామ సర్పంచి చింతల భూలక్ష్మి, జోనల్ కోఆర్డినేటర్‌లు ప్రియాంక, శ్రీవల్లీ, హెచ్ఎం కేఎస్‌జే.లక్ష్మి పాల్గొన్నారు.

బాలికల్లో గర్భధారణ ప్రాణాంతకం

నూజివీడు: బాలికల్లో గర్భధారణ ప్రమాదకరమే కాకుండా ప్రాణాంతకం అని దిగవల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం.శ్రీనివాస్ అన్నారు. నూజివీడు మండలం పోతురెడ్డిపల్లిలో టీనేజీ ప్రెగ్నెన్సీ (బాలికల గర్భధారణ)పై మహిళలకు, కిశోర బాలికలకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భధారణ సరైన సమయంలో జరిగితేనే తల్లికైనా, బిడ్డకైనా ఆరోగ్యకరమని, అలా కాకుంటే ప్రమాదకరమని శ్రీనివాస్ వివరించారు. బాల్య వివాహాలు బాలికల గర్భధారణకు కారణమని, ఆడపిల్లకు 18 ఏళ్లు, మగ పిల్లలకు 21 ఏళ్ల వయస్సు నిండక ముందుగానే వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, ఇందుకు రెండేళ్ల జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధిస్తారని హెచ్చరించారు. బాల్య వివాహాలు ప్రోత్సహించే తల్లిదండ్రులకు, బంధువులకు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తారని తెలిపారు. గొల్లపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి పీ శ్రీనివాస్ గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య జయంతిని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొర్రా కిరణ్ సంజీవయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. అంకుఠిత దీక్షతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని కొనియాడారు. పీసీసీ కార్యదర్శి పోతురాజు ఏసుదాసు పాల్గొన్నారు.

కొండపర్వ (విస్సన్నపేట): మండలంలోని కొండపర్వ ఎంపీయూపీ పాఠశాలలో దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని మంగళవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దామోదరం సంజీవయ్య సేవలను విద్యార్థులకు హెచ్ఎం.జయరామ్ వివరించారు. సంజీవయ్యను స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో జైభీమ్ క్షేత్రం ఆధ్వర్యంలో దామోదరం సంజీవయ్య జయంతి జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నిస్వార్థ సేవకుడని పలువురు కొనియాడారు. కొంగర బ్రహ్మ, కేవీపీఎస్ జిల్లా నాయకుడు మేకల జ్ఞానరత్నం, ఎంపీటీసీ మేడా తిరుపతిరావు పాల్గొన్నారు.



దామోదరం సంజీవయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు

సంక్షిప్త వార్తలు

- **నాలా పన్ను చెల్లింపు తప్పనిసరి**

ఆగిరిపల్లి: వ్యవసాయ భూములను కమర్షియల్‌గా మార్చుకున్న భూ యజమానులు తప్పనిసరిగా నాలా పన్ను చెల్లించాలని ఇన్‌చార్జి నూజివీడు సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ అన్నారు. ఆగిరిపల్లి మండలం బొద్దనపల్లి, పోతవరప్పాడు, మల్లిబోయినపల్లి గ్రామాల్లోని ప్రైవేటు కార్యకలాపాలకు మార్చుకున్న వ్యవసాయ భూములకు సంబంధించి నాలా పన్ను చెల్లింపుపై మంగళవారం తనిఖీ చేశారు. ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ ఆయా గ్రామాలకు వెళ్లి నాలా పన్ను రికార్డులను తనిఖీలు నిర్వహించారు. రాజవరం గ్రామానికి చెందిన సీనియర్ సిటిజన్ పాగోలు రాహేలమ్మ ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేశారు. తహసీల్దార్ ఉదయ్‌భాస్కరరావు, ఎంఆర్ఐ రమణ, వీఆర్వో దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

- **ఈ క్రాప్, ఈకేవైసీతో రైతులకు మేలు**

ముసునూరు: పంటలకు ఈ క్రాప్, ఈకేవైసీ నమోదుతో రైతులకు బహుళ ప్రయోజనాలు కలుగుతాయని జిల్లా వ్యవసాయ శాఖాధికారి వై.రామకృష్ణ పేర్కొన్నారు. ముసునూరు మండలం లోపూడి, గుళ్లపూడి, చెక్కపల్లిల్లో మొక్కజొన్న పంటల ఈక్రాప్ నమోదును మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ క్రాప్ నమోదు వివరాలను సక్రమంగా నమోదు చేయాలన్నారు. మండల వ్యవసాయాధికారి సీహెచ్ శ్రీనివాసరావు, వీఆర్వో నవీన్, రైతులు వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

- **ఈ క్రాప్ నమోదులో తప్పులు చేస్తే చర్యలు**
  వ్యవసాయశాఖ డీడీ శారద

నూజివీడు: మండలం హనుమంతులగూడెంలో ఈ క్రాప్ నమోదును డెప్యూటీ డైరెక్టర్ మంగళవారం



హనుమంతులగూడెంలో ఈ క్రాప్ బుకింగ్‌ను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ డీడీ శారద

ఆకస్మిక తనిఖీ చేశారు. పంట నమోదు ఖాతా నంబరు ఆధారంగా చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. సర్వే, ఖాతా నంబర్లు తప్పుగా నమోదు చేస్తే చర్యలు తప్పవని అన్నారు. నూజివీడు ఏడీఏ విద్యాసాగర్, ఏఓ ఆలూరు చాముండేశ్వరి, గ్రామ ఉద్యాన సహాయకులు నాగలక్ష్మి, వీఆర్వో గోపి తదితరులు పాల్గొన్నారు.

చాట్రాయి: మండలం కొత్తగూడెంలో పంట పొలాలను వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎ.శారదపరిశీలించారు. వ్యవసాయ అధికారి బి.శివ శంకర్ వీఆర్వో సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

- **సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి**

ఆగిరిపల్లి: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆగిరిపల్లి యూనియన్ బ్యాంక్ ఫీల్డ్ అధికారి అరవింద్ అన్నారు. ఆగిరిపల్లి మండలం తోటపల్లిలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై సమగ్ర అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ సైబర్ మోసాల ద్వారా ఖాతాదారులు ఎక్కువగా నష్టపోతున్నారని సూచించారు. సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కౌన్సిలర్లు పాదిలి అశోక్‌కుమార్, డి.రాంబాబు మాట్లాడుతూ బ్యాంకుల సేవలను ఉపయోగించుకుని కుటుంబాలను ప్రగతి బాటలో తీసుకెళ్లాలన్నారు. గ్రామ మాజీ సర్పంచి ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.